క్లుప్తంగా

పనుల్లో నాణ్యత పాటించాలి

బడంగ్‌పేట్ మేయర్ పారిజాత



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మేయర్ పారిజాత

బడంగ్‌పేట్: సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్ పరిధిలోని రామిడి చంద్రారెడ్డి కాలనీ, ఆంజనేయ టవర్స్ కాలనీలో అధికారులు సీసీ రోడ్డు పనులు చేపట్టారు. మేయర్ పారిజాతచ కార్పొరేటర్ శోభ ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పనులను త్వరగితన పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి.ఆనంద్‌రెడ్డి, కార్పొరేటర్‌లు శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నాయకులు చంద్రపాల్‌రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ గీత తదితరులు

కందుకూరు: మండల స్థాయి సీఎంకప్ క్రీడాపోటీలు శుక్రవారంతో ముగిశాయి. నేదునూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎంపీపీ గీత ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో కబడ్డీ పురుషుల విభాగంలో తిమ్మాపూర్, మాదాపూర్ మహిళల విభాగంలో కందుకూరు, నేదునూరు జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. వాలీబాల్ పోటీల్లో పురుషుల విభాగంలో పులిమామిడి, కొత్తగూడ మహిళల విభాగంలో తిమ్మాపూర్, మీర్‌ఖాన్‌పేట జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. ఖోఖోపోటీలో పురుషుల విభాగంలో నేదునూరు, మురళీనగర్, మహిళల విభాగంలో పులిమామిడి, కందుకూరు జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. విజేతలకు ఎంపీపీ గీత, ఎంఈఓ నర్సింహ, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌శర్మ తదితరులు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణుప్రియ, పీడీలు ఎండీ అబ్దుల్లా, స్వామి, మల్లేశ్వరి, భాస్కర్, జావిద్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎండీ బషీర్, బుచ్చయ్య, బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

- ఈ నెల 16, 17న ధర్నా
- సీఐటీయూ మండల కార్యదర్శి శేఖర్



వినతిపత్రం అందజేస్తున్న శేఖర్

మహేశ్వరం: మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేల కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 16, 17న మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టనున్న ధర్నాకు సంబంధించి ఎంఈఓ కస్నానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల కనీస వేతనం అమలు చేస్తామని చెప్పారని.. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. మెనూ పేరిట కార్మికులను ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా అదనపు బడ్జెట్ కేటాయించాలని కోరారు.

పార్టీ బలోపేతానికి కృషి

కడ్తాల్: మండలంలోని ప్రతి పల్లె, తండాల్లో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మాన్యానాయక్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మక్తమాధారం గ్రామంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం మక్తమాధారంలో బీజేపీ 4వ బూత్ అధ్యక్షుడిగా బొల్గం మురళీగౌడ్, 5వ బూత్ అధ్యక్షుడిగా అఖ్యారి రమేశ్‌లను నియమించారు. అనంతరం నూతన కమిటీలకు నియామక పత్రం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి మహేశ్, నాయకులు నరేశ్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్, శంకరయ్య తదితరులు ఉన్నారు.

భూసార పరీక్ష.. రైతన్నకు రక్ష

- పోషకాల స్థాయితోనే పంటల మార్పిడి
- అవగాహనతోనే అధిక దిగుబడి

మహేశ్వరం: రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే నేల స్వభావాన్ని బట్టి పంటలు సాగు చేయాల్సిన అవసరం ఉంది. అందుకే ముందుగా ప్రతీ రైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి. దీంతో భూమిలోని పోషక విలువలు తెలుసుకొని రసాయన ఎరువులు వాడొచ్చు. భూసార పరీక్షలపై వ్యవసాయాధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తే పంటల మార్పిడిపై స్పష్టత వస్తుంది. దానికనుగుణంగా సాగుచేయొచ్చు. భూమిలో పోషకాల స్థాయి, వాటిలో ఏ ఎరువులు వేయాలనే విషయాలపై రైతులకు తెలియాలంటే భూసార పరీక్షలు అవసరం. ఈ క్రమంలో భూసార పరీక్షలు నిర్వహించి వాతావరణ పరిస్థితులకు తగిన పంటలను సాగు చేస్తే ఆశించిన దిగుబడులు సాధించొచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

అవగాహన లేమితో పంట నష్టాలు...

రైతులు భూమిలోని పోషకాల స్థాయిని తెలుసుకోవడంలో విఫలమవుతున్నారు. విరివిగా రసాయన ఎరువుల వాడకం వల్ల వ్యయం పెరగడంతో పాటు భూమిలో పోషక విలువలు తగ్గుతున్నాయి. నేల స్వభావం తెలియక అవసరానికి మించి క్రిమిసంహారక మందులు వినియోగిస్తున్నారు. దీంతో పంట నష్టాలు చవిచూస్తున్నారు. భూసార పరీక్షల ప్రాధాన్యంపై రైతు సదస్సులు, సమావేశాల్లో వ్యవసాయ శాఖ పదేపదే సూచనలు చేస్తుంది. ఐనప్పటికీ రైతులు ఆ దిశగా అడుగులు వేయడం లేదు. అలాగే భూసార పరీక్షల ఫలితాలను అధికారులు సమయానికి అందించడం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.



ఫలితాల ఆధారంగా సాగు...

భూసార పరీక్షలు చేయించుకొని వాటి ఫలితాల ఆధారంగా పంటలు సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. మొక్కల పెరుగుదలకు 16 రకాల పోషకాలు అవసరమని, భూసార పరీక్షల ద్వారా భూమిలోని లవణ సూచిక పోషకాలు, నత్రజని, భాస్వరం, పొటాష్‌ల లభ్యతను తెలుసుకునే అవకాశం ఉంటుంది. దీంతో అవసరమైన మోతాదులో ఎరువులను వినియోగించడం వల్ల దిగుబడి పెంచుకోవచ్చు. కొందరు రైతులు ఒకే పంటను తరుచుగా సాగు చేస్తుండడంతో పాటు అధిక రసాయన ఎరువులు వినియోగించడం వల్ల భూమి సారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుంది.

సేంద్రియ ఎరువులతో మేలు



భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా పంటలు సాగు చేస్తే మంచి దిగుబడులు వస్తాయి. రైతులు భూసార పరీక్షలు ఏటా చేయించుకోవాలి. ఈ పరీక్షలతో భూమి సారం ఎంతో తెలుస్తుంది. ఆ మేరకు భూమికి కావాల్సిన పోషకాలను అందించగలిగే ఎరువులు వాడుకునే అవకాశం ఉంటుంది. పంటల సాగులో వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాలి. సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలి.

– సుధా రాణి, ఏడీఏ, మహేశ్వరం

దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- కౌన్సిలర్ రవినాయక్



శ్మశానవాటిక వద్ద బాసగూడ తండావాసుల ఆందోళన

తుక్కుగూడ: శ్మశాన వాటిక కూల్చేసిన దుండగులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ బదావత్ రవినాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం బాసగూడ తండాలోని శ్మశానవాటిక వద్ద తండా వాసులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. అల్మాస్‌గూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 09, 10 మామిడికుంట చెరువు శిఖం భూమిలో నలభై ఏళ్ల క్రితం తండావాసులు శ్మశాన వాటిక ఏర్పాటు చేశారు. నాటి నుంచి అక్కడే అంత్యక్రియలు చేస్తున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనలలో భాగంగా భాగంగా బర్నింగ్ యార్డ్ నిర్మిస్తుండగా గురువారం గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీతో ధ్వసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంఖాల్‌కు చెందిన కొంత మంది రియల్టర్లు శ్మశాన వాటిక కబ్జా చేసేందుకు యత్నిస్తూ ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. ఇప్పటికే పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశామని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాదావత్ శ్రీను నాయక్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక



తుక్కుగూడ: శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ వాణి

- మున్సిపల్ కమిషనర్ వాణి

తుక్కుగూడ: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలని కమిషనర్ ఎ.వాణి సూచించారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో సర్వే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంరద్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా సర్వే నిర్వహిస్తామన్నారు. ఈ సర్వే కోసం ప్రతీ వార్డుకు ఒక అధికారిని కేటాయించామన్నారు. ప్రజలు తమ ఆస్తుల పత్రాలు, రసీదులు సర్వే అధికారులకు చూపి సహకరించాలన్నారు. ఈ నెల 16న సర్వే ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట: మాట్లాడుతున్న మేయర్ దుర్గ

అర్హుల వివరాలు నమోదు చేయాలి

మీర్‌పేట: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు చేపడుతున్న సర్వేను పారదర్శకంగా చేపట్టాలని మీర్‌పేట కార్పొరేషన్ మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్ సూచించారు.శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సర్వేపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి వారి వివరాలను సర్వే యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో కమిషనర్ జ్ఞానేశ్వర్, డీఈ వెంకన్న, మేనేజర్ చంద్రప్రకాశ్ రెడ్డి, ఆర్ఓ చంద్రోఖర్‌రెడ్డి, మెప్మా ఇంచార్జి లక్ష్మయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వైద్యాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మాడ్గుల: విద్య, వైద్యాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన 108 అంబులెన్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో ఐదు అంబులెన్స్‌లు మంజూరైనట్లు తెలిపారు. విధుల పట్ల అంకితభావంతో పని చేయాలన్నారు. మండలానికి 30 పడకల ఆస్పత్రి సైతం మంజూరైనట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు నూతనంగా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామన్నారు. నియోజకవర్గానికి రూ.25 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనర్సింహ, తహసీల్దార్ వినోద్, ఎంపీడీఓ పద్మావతి, ఏంఈఓ సర్దార్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషన్ రెడ్డి, పాండుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, కొండల్ రెడ్డి, నరసింహ, జంగయ్య, రమేష్ గౌడ్, సంపత్, శ్రీనివాస్, దళపతి, బాబా తదితరులు పాల్గొన్నారు.



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

విద్యతోనే సమాజంలో గౌరవం

మాడ్గుల: క్రమం తప్పకుండా విద్యార్థులు కళాశాలకు రావాలని, పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను కనబర్చాలని మాడ్గుల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాబేరా ఖాన్ సూచించారు. శుక్రవారం విద్యార్థుల సమావేశంలో ప్రిన్సిపాల్ సాబేరా ఖాన్ మాట్లాడుతూ.. విద్యార్థులు కళాశాలకు దూరమై చెడు అలవాట్లకు బానిస అవుతున్నారన్నారు. జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ చూపాలన్నారు. విద్యతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తుందని తెలిపారు.

డివిజన్ కేంద్రం ఏర్పాటుకు వినతి

ఆమనగల్లు: నాలుగు మండలాలకు కూడలిగా ఉన్న ఆమనగల్లు పట్టణంలో అన్ని ప్రభుత్వ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని నాగర్‌కర్నూల్ ఎంపీ డా.మల్లురవిని ఆమనగల్లు మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు కోరారు. ఢిల్లీలో శుక్రవారం ఎంపీ మల్లురవిని కేశవులు కలిశారు. ఈ సందర్భంగా ఆమనగల్లులో డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంపీ మల్లురవికి వినతిపత్రం అందించారు.

కురుమ సంఘం కార్పొరేషన్ నియామకం

నూతన కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు దశరథ్

బడంగ్‌పేట్: కురుమలు ఐక్యంగా ఉండాలని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిష్టగోని సదానందం కురమ, జిల్లా అధ్యక్షుడు సిద్దాల దశరథ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ కురుమ సంఘం కమ్యూనిటీ హాలులో కురుమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సత్యనారాయణ, మల్లేశ్, అధ్యక్షుడిగా వెంకటేశ్వర్, ఉపాధ్యక్షులుగా బలవంత్, మహేందర్, రవి, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, సహాయ కార్యదర్శులుగా సాయికిరణ్, శ్రీకాంత్, వెంకటేష్, ప్రభాకర్, కిరణ్‌కుమార్, అనితకుమార్, కోశాధికారులుగా బాబు, శ్రీకాంత్, సలహాదారులుగా కొమరయ్య, మల్లేశ్, సంజీవ, కొమరయ్య, సత్తయ్య, సత్తయ్య, శ్రీశైలం, కిష్టయ్య, లక్ష్మయ్య, పర్వతాలు, శ్రీశైలం, కార్యవర్గ సభ్యులుగా బీరప్ప, శ్రీనివాస్, శ్రీరాములు, జైపాల్, కుమార్, శ్రీశైలం, శ్రీనివాస్, వెంకటేష్, శ్రీకాంత్, నరేష్, మహేందర్, శ్రీకాంత్, నర్సింహ, మహేందర్, శ్రీనివాస్, రాము, మల్లేష, శ్రీనివాస్, అశ్విన్‌కుమార్, యాదగిరి తదితరులను ఎన్నుకున్నారు.



నూతన కమిటీ

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం: సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు 20వేల మంది పని చేస్తున్నారన్నారు. కేంద్రం నుంచి వచ్చే 60 శాతం నిధులనే ఉద్యోగులకు ఇస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులను ఇవ్వడం లేదని గుర్తు చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలని, పే స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశ కమిటీ సభ్యులు అంబోజీ శ్రీనివాస్ యాదవ్, ఉద్యోగుల సంఘం నాయకులు సత్యనారాయణ, శ్రీలత, సంపత్ పలువురు పాల్గొన్నారు.



సంఘీభావం తెలియజేస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

ప్రతి ఇంటికి విద్యుత్ తప్పనిసరి



ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

తుర్కయంజాల్: స్థానికంగా ఉన్న జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో నివసిస్తున్న ప్రతి ఇంటికి విద్యుత్ కనెక్షన్ తప్పనిసరిగా ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు డి.కిషన్ డిమాండ్ చేశారు. శుక్రవారం తుర్కయంజాల్‌లోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం ఏడీ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో వందల సంఖ్యలో కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ అధికారులు డాక్యుమెంట్‌ల పేరుతో నూతన కనెక్షన్‌లను ఇవ్వకపోవడంతో పాటు, ఉన్న వాటిని తొలగిస్తున్నారని ఆరోపించారు. దీనిపై స్పందించిన ఏడీ శ్రీనివాస్ విద్యుత్ శాఖ సిబ్బందిని కాలనీకి పంపించి సర్వే చేసి ప్రతి ఇంటికి కనెక్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, ఆశీర్వాదం, కృష్ణ, యాదగిరి, శివప్రసాద్, కాశీం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు పక్కాగా నమోదు చేయాలి



ఆమనగల్లు: మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ వసంత

- గృహనిర్మాణ శాఖ డీఈఈ సురేశ్
- ఇందిరమ్మ ఇళ్ల యాప్‌పై అవగాహన

కడ్తాల్: ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో దరఖాస్తుదారుల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని గృహ నిర్మాణ శాఖ డీఈఈ సురేశ్, ఎంపీడీఓ సుజాత పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇళ్ల యాప్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా పాలనలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాల పరిశీలన నమోదు కోసం ప్రభుత్వం యాప్‌ను ప్రారంభించిందన్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి మొబైల్ యాప్ ద్వారా సర్వే చేపట్టి, అర్హుల జాబితాను తయారు చేస్తుందన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు యాప్‌లో ఉంటాయని, ప్రస్తుతం వారు ఉంటున్న ఇళ్ల వద్దకు వెళ్లి పంచాయతీ కార్యదర్శులు సమగ్రంగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. యాప్‌లో వివరాలు నమోదు చేయడంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

అర్హులను గుర్తిస్తాం

యాచారం: ఇందిరమ్మ ఇళ్ల సర్వేతో అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా కృషి చేద్దామని ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులను గుర్తిస్తామన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల యాప్‌పై శిక్షణ

ఆమనగల్లు: ఇందిరమ్మ ఇళ్ల యాప్, సర్వేపై ఆమనగల్లు ఎంపీడీఓ, మున్సిపాలిటీ కార్యాలయాల్లో శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కుసుమమాధురి, మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ వసంతల ఆధ్వర్యంలో యాప్‌పై అవగాహన కల్పించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలతో సమగ్ర సర్వే నిర్వహించాలని సూచించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్‌చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్‌లు ఉన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: ఇందిరమ్మ ఇళ్లపై ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కమిషనర్ రవీంద్రసాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇళ్ల సర్వే మొబైల్ యాప్‌పై మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు 24 మంది సర్వేయర్లను నియమించారు. యాప్ నిర్వహణపై శిక్షణ కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ప్రణయ్, శరత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలకు లోబడి..

మంచాల: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం అర్హులను గుర్తించడంలో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ బాల శంకర్ అన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు లోబడి సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ ఉమారాణి, హౌసింగ్ ఏఈఓ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని వివిధ సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఆదిబట్ల రోడ్డుకు ‘టాటా’పేరు

- మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో తీర్మానం
- వెల్లడించిన చైర్మన్ నిరంజన్‌రెడ్డి



మాట్లాడుతున్న చైర్మన్ నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: బెంగళూర్ ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఆదిబట్ల పట్టణం వరకు నిర్మించిన రోడ్డుకు రతన్‌టాటా మార్గ్‌గా నామకరణం చేస్తూ పాలకవర్గం తీర్మానం చేసిందని మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆదిబట్ల మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కౌన్సిలర్లు చర్చించారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యపై ఆ శాఖ అధికారుల తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆదిబట్ల మున్సిపాలిటీ గత ఆరు మాసాలుగా అభివృద్ధి దశలో ముందుకు పోతుందన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేశామన్నారు. మరో రూ.2 కోట్లతో తాగునీరు, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీలు నిర్మాణాల కోసం తీర్మానాలు చేశామన్నారు. 15 వార్డులను సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. ఆదిబట్ల అంటే హైటెక్ నగరంతో పేరు ప్రఖ్యాతలు రావడానికి రతన్ టాటా కారణమన్నారు. అందుకే ఆయన పేరును స్థానిక రోడ్డుకు నామకరణం చేస్తున్నామన్నారు. అలాగే టీసీఎస్ ఎదుట రతన్‌టాటా కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కమాండ్ల యాదగిరి, కౌన్సిలర్లు కళమ్మ, మహేందర్, శ్రీనివాస్, లావణ్య, మౌనిక, సంధ్య, కృష్ణరాజు, నాగేష్, హరిదాసు, అర్చన, ఎస్.మౌనిక, రాములు, ఆర్తిక, కమిషనర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో నడిపిస్తాం

ఆమనగల్లు: ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం పాలకవర్గ తొలి సమావేశం నిర్వహించారు. రైతుల విశ్రాంతి భవనం ఆధునీకరణ, పాడైన మార్కెట్ ప్రహరీ మరమ్మతు, కడ్తాల వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటుకు తీర్మానాలు చేశారు. మార్కెట్‌యార్డు ఆవరణలో నూతనంగా నిర్మించిన ఎనిమిది దుకాణాలను ప్రారంభించాలని నిర్ణయించారు. అనంతరం చైర్‌పర్సన్ గీత మాట్లాడుతూ.. ప్రభుత్వం, రైతుల సహకారంతో ఆమనగల్లు మార్కెట్‌ను అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నారు. వైస్ చైర్మన్ గూడురి భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్‌లు పాండురంగయ్య, నరేశ్‌నాయక్, రవీందర్, కేశవరెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.